కర్నూలు । నంద్యాల

వార్త

15 జనవరి 2023 | ఆదివారం | పేజీలు 4


## హెల్మెట్ ధరించకపోతే ఎంవియాక్టు ప్రకారం జరిమాన

**- డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవారిపై చట్టరిత్యా కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ**

**- 2022లో 647ప్రమాదాలు, 269 మంది మరణం,760 మందికి తీవ్రగాయాలు**



**నంద్యాల, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లాకు వచ్చేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లె వారు, రోడ్డు ప్రమాదాల బారీనపడకుండా జాగ్రత్తగా ఇంటికి చేరాలని అందుకు పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. హెల్మెట్ రక్షణ కోసం అని ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని, ప్రమాదాల్లో తలకు బలమైన గాయం కావడం వల్ల ఎక్కువ మంది చనిపోయారని హెల్మెట్ లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డ్రంక అండ్ డ్రైవ్ చేసేవారిపై కూడ కఠిన చర్యలుంటాయని ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లాలో స్టేట్ హైవే, నేషనల్ హైవేలో రోడ్డుప్రమాదాలు జరిగే 15 ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు. వెంకటేశ్వరపురం అటోనగర్, అయ్యలూరు మెట్ట, చిన్నచెరువు కట్ట, ఆత్మకూరు రోడ్డు, చాపిరేవుల ఎక్స్‌రోడ్డు, విజయమిల్క్‌డైరీ, శాంతిరాం అసుపత్రి, కుందూబ్రిడ్జి, పొత్తు దొడ్డి, కలచెట్ల బ్రిడ్జి, ఎవి గోడౌన్స్, పెద్ద కందుకూరు మెట్ట, కూలూరు క్రాస్‌రోడ్డు, విమల హైస్కూల్ యర్రగుంట్ల, గోవిందపల్లె గ్రామ ఎన్‌హెచ్ రోడ్డు ప్రాంతాల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా మొత్తంగా2022 సంవత్సరంలో 647 ప్రమాదాలు జరగ్గా అందులో 269 మంది చనిపోగా, 760 మంది తీవ్రంగా గాయపడ్డారని రాంగ్ రూట్‌లో వెళ్లి, డివైడర్ యాక్సిడెంట్ల ద్వారా 36 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా ఒకరు, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ద్వారా 39 మంది, ర్యాస్ అండ్ నెగ్టిజెన్స్..డ్రైవింగ్ ద్వారా 107 మంది, ఓవర్ స్పీడ్ ద్వారా 8 మంది మరణించినట్లు తెలిపారు. ఫోర్‌వీల్ వాహనదారులు డ్రైవర్‌తో పాటు వాహనంలోని అందరు సీట్‌బెల్టు తప్పక ధరలించాలని, రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ నరేష్‌బాబు, పట్టణ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

“‘పంట నవ్వితే సంక్రాంతి.. ప్రకృతి నవ్వితే ఉగాది.. సంవత్సరానికోసారి వసంతం.. వెలలేని ఆ జ్ఞాపకాలే మన సొంతం.. పక్షుల కుహూ కుహూ రాగాలు.. తేలిమంచు ముత్యాలు.. పొద్దుపొడుపు ఉదయభానుడు, ముకులించిన కుసుమాలు విరిసిన తరుణం.. చలిమంటల సెగల్లు.. స్వాగతం రంగవల్లులు.. పరిమళ భరిత శుభోదయం.. కాల చక్రం గిర్రున తిరిగి క్యాలెండర్ పేజీలు చించుకుంటూ వచ్చేస్తోంది పల్లెగూటికి పెద్ద పండుగ ”..

‘తెలుగు లోగిళ్లలో వన్నెపు సిరుల కాంతులు తెచ్చే సంక్రాంతి పర్వదినం వచ్చేసింది..మహిళలు ముంగిళ్లను రంగుల హరివిల్లులుగా ముగ్గులతో తీర్చిదిద్దే సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతున్నారు.. ఏ పండుగకు లేనంత విశిష్టత సంక్రాంతి పండుగకు ఉంది..వారం రోజుల ముందు నుంచే ఊరూ వాడా పండుగ శోభ సంతరించుకుంటుంది.. ఏడాది పొడవునా ఎన్ని పండుగలు వచ్చినా తెలుగు వారికి సందడి తెచ్చేది ఒక్క సంక్రాంతి మాత్రమే.. ఈ రోజు తెలుగు వారి వాకిళ్లు కళకళలాడుతాయి.. కళ్లాపి చల్లిన ముంగిళ్లులో రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, చిన్నారుల నుండి పెద్ద వారి వరకు గాలిపటాలను ఎగురవేసి సందడి చేస్తారు.. గ్రామీణ ప్రాంతాల్లో హరిదాసులు, పగటి వేషగాళ్లు సందడి చేస్తున్నారు. ఇళ్ల ముందు హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దులాట, కళాకారుల వాయిద్యాలతో సంక్రాంతి శోభ నెలకొంది.. ఇవి మన తెలుగు రాష్ట్రాల్లో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం”.. తొలి పండుగకు అత్త వారింటికి వచ్చే కొత్త అల్లుళ్లతో గ్రామాలు సందడి నింపుకున్నాయి.. సంక్రాంతి పండుగకు పంటలు ఇళ్లకు చేరి కాగులు నిండుతాయి.. పూరి గుడిసె ఉన్న రైతు కూడా ఆ రోజు పండుగను ఘనంగా జరుపుకుంటాడు. ప్రతి ఇళ్లు పచ్చని మామిడాకు తోరణాలతో కళకళలాడుతాయి.

- రావమ్మా మహాలక్ష్మి..రావమ్మా!..
- ప్రకృతిలో నూతనోత్తేజం.. పరవసించే గ్రామీణ నైజం..
- నేడు సంక్రాంతి పర్వదినం..

• వివరాలు 2లో

కోసిగి, ప్రభాతవార్త :

# సిరుల కాంతి.. సంక్రాంతి



## రావణవాహనంపై ఊరేగిన ఆదిదంపతులు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి14, ప్రబాతవార్త:** శ్రీశైలక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నిక దీక్షతో ఏడురోజులపాటు నిర్వహించబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మూడవ నాడైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. ఉత్సవాల్లో బాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం చతుర్వేద పారాయణలు, జపాలు, రుద్రపారాయణ చేయడం జరిగింది. తరువాత మందపారాదనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదేవిధంగా సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను, జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడ్డాయి. ఈబ్రహ్మోత్సవాల్లో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు రావణవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామివారి ఉత్సవమూర్తులను అక్కమహదేవి అలంకార మండపంలో రావణవాహణంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత పురవీదుల్లో గ్రామెత్సం జరిపించబడింది .గ్రామొత్సవంలో జానపద కళారూపాలు ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామొత్సవ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్. లవన్న, ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు ,వేదపండింతులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## మద్దిలేటిస్వామికి రూ.1.80లక్షల ఆదాయం



**బేతంచెర్ల, జనవరి14, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.1,86,096 ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామ చంద్రుడులు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు, వివిధ సేవల రూపంలో లడ్డూ ప్రసాదాల విక్రయం వల్ల ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. ఇందులో నంద్యాలకు చెందిన శ్వేతా ఆమె తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.40వేలు విరాళం ఇచ్చినట్లు వారు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలను పాటించాలని ఈవో పాండురంగారెడ్డి కోరారు.

## గ్రామాల్లోని పనులను త్వరితగతిన పూర్తి చేయండి - మంత్రి బుగ్గన



**బేతంచెర్ల, జనవరి14, ప్రభాతవార్త:** గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి అవసరమైన వాటికి నివేదికలు రూపొందించాలని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు గ్రామాల వారిగా వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, సమస్యల పై మంత్రి ఆరా తీశారు. ఆర్ బుక్కాపురంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు దారి ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సిమెంట్‌నగర్‌లో గృహనిర్మాణాల కోసం లబ్దిదారులకు అటవీ, పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ లీజులు ఉన్నాయంటూ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీని పై స్పందించిన మంత్రి తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డిని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆర్ బుక్కాపురం రైతులు పొలాలకు వెళ్లే దారి విషయంలో రైల్వే అధికారులతో చర్చించి దారి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పై నివేదికలు రూపొందించాలని కోరారు. బుగ్గానిపల్లె తాండా, కొమ్మురు కొట్టాల, ముసలాయిచెరువు గ్రామాల పార్టీ శ్రేణులతో సమీక్షా నిర్వహించి సమస్యల పై ఆరా తీశారు. వీటితోపాటు వివిధ సమస్యల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి గ్రామాల్లో ఉన్నటువంటి అన్ని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. మంత్రితోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఆర్డీవో వెంకటరెడ్డి, సీఐ ప్రీతమ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి

*: ముగ్గుల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,కాటసాని జయమ్మ,కాటసాని ఓబుళరెడ్డి,కాటసాని మేధాశ్రీరెడ్డి*

- భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని కుటుంబ సభ్యులు
- సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 150 మంది మహిళలు
- ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానంచేసిన కాటసాని జయమ్మ
- ఆకట్టుకున్న కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యుల కోలాటం
- గ్రామీణ వాతావరణాన్ని తలపించిన సంక్రాంతి ఏర్పాట్లు 2లో




**బనగానపల్లె, జనవరి14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ ఆవరణంలో స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ కుమారుడు కాటసాని ఓబుళరెడ్డి కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డిలు ప్రారంభించారు. ముందుగా గ్రామీణ వాతావరణాన్ని తలపించేటట్లు సంక్రాంతి పండుగ ఏర్పాట్లను వారు తిలకించారు. ఆ తరువాత భోగి మంటల కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులు కోలాటం కార్యక్రమంలో ప్రజలతో పాల్గొన్నారు. అనంతరం కాటసాని జయమ్మ పోటీదారుల ముగ్గులను న్యాయనిర్ణేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం మొదటి బహుమతి డబుల్ డోర్ ఫ్రిజ్ సునంద, రెండవ బహుమతి సింగిల్ డోర్ ఫ్రిజ్ శారద, మూడవ బహుమతి టీవీ లక్ష్మిశారద, నాలుగవ బహుమతి వాషింగ్‌మెషీన్ సాయి భవన, ఐదవ బహుమతి రైస్ కుక్కర్ హైమావతి, లక్కీడిప్ ద్వారా రూ.25 వేలు విలువచేసే వాటర్ ఫ్యూరి ఫైయర్ అలాగే పోటీల్లో పాల్గొన్న 150 మంది మహిళలకు బహుమతులను కాటసాని జయమ్మ అందించారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని జయమ్మ, కాటసాని ఓబుళరెడ్డి, కాటసాని మేధాశ్రీరెడ్డిలు మాట్లాడుతూ స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ముందుగా బనగానపల్లె నియోజక వర్గంలో ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు అందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు వారు తెలిపారు. ఈ పండుగు పూర్తిగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో చాలా పెద్ద పండుగని ఈ పండుగకు ప్రతి ఇంటిలో కొత్త అల్లుళ్లు, కొత్త కోడళ్లతో కోలాహలంగా ఉంటుందని వారన్నారు. అలాగే ప్రతి రైతు తాను పండించిన పంటలను తమ ఇళ్లకు చేర్చుకోవడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతిఒక్క ఇంట్లో ఆనందాలు చూడడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సంవత్సరం కూడా సకాలంలో వర్షాలు కురవడంతో మంచి పంటలు పండాయన్నారు. ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని వారు తెలిపారు. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఈ సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరు న్యాయనిర్ణేతలు ఇచ్చిన సమయంలో మంచిగా ముగ్గులు వేయడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీల్లో..

## పాఠకుల మదిలో నిలిచిన.. వార్తా దినపత్రిక

**- వార్తా పత్రిక స్థానం ఎప్పటికీ పదిలమే**
**: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్**



**ఆదోనిటౌన్, జనవరి14, ప్రభాతవార్త ;** దినపత్రికల్లోకెల్లా జాతీయ పత్రిక అయిన వార్తా దినపత్రికకు పాఠకుల మదిలో సుస్థిరమైన స్థానం ఉందని, ఎన్ని సంవత్సరాలు గడిచినా వార్తా పత్రిక స్థానం ఎప్పటికీ పదిలంగానే ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలో వార్తా దినపత్రికకు సంబంధించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశంలో వార్తా పత్రికలు ముఖ్యపాత్రను పోషిస్తున్నాయన్నారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే రాజకీయ, మత, సాంఘిక, సాంస్కృతిక, కళా వైజ్ఞానిక, వాణిజ్య, క్రీడా, వ్యవసాయ రంగాల్లో జరిగేటువంటి కథనాలు అద్భుతంగా ఉంటాయన్నారు. మంచి విషయం ఉన్న కథనాలు ప్రచురితమవడంతో పాఠకులకు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. అలాగే ప్రజాదరణ కూడా పత్రికకు పెరుగుతుందని చెప్పారు. ఎన్ని నూతన పత్రికలు వచ్చినా వార్తా పత్రిక స్థానం మాత్రం పదిలంగా ఉండిపోయిందన్నారు. పాఠకుల ఆదరణ ఎల్లప్పుడూ వార్తా దినపత్రికకు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్తా దినపత్రిక రిపోర్టర్‌లు పాల్గొన్నారు.




# సిరుల కాంతి.. .. సంక్రాంతి

(తరువాయి)

**ఘనంగా భోగి పండుగ:**
మూడు రోజులు పెద్ద పండుగలో తొలిరోజు భోగి పండుగను శుక్రవారం ఉత్సహంగా జరుపుకున్నారు. వేకువనే లేచి ఇంటిల్లపాది మంటలతో చలి కాచుకున్నారు.. ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసి భోగిని జరుపుకున్నారు.. చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా భోగి మంటల చుట్టూ చేరి కేరింతలు కొట్టారు..సంక్రాంతి పండుగలో పిండివంటలదే ప్రథమ స్థానం, ఇందులో అరిసెలు సంక్రాంతికి ప్రత్యేకం.. పండుగ నెలలో ఎవరి ఇంటికి వెళ్లినా అరిసెలు, కర్జికాయలు రకరకాల వంటలతో పల్లెలన్నీ సువాసనలను వెదజల్లుతుంటాయి.. గ్రామాల్లో రేగిపళ్లు, చిల్లర నాణేలు, పూలు, శనగలను పిల్లల తలపై ఉంచి భోగి పళ్లు పోస్తారు. ఇలా చేస్తే వారికి సకల శుభాలు కలుగుతాయని ప్రజలు ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు..

**నేడు మకర సంక్రాంతి:**
సంక్రాంతి గురించి వివరంగా తెలుసుకోవాలంటే 'సం' అంటే అధికమైన అని అర్థం..'క్రాంతి' అంటే అభ్యుదయం అని అర్థం వస్తుందని జ్యోతిష్యులు తెలుపుతున్నారు..అంటే అత్యధికమైన అభ్యుదయం అని అర్థం..నిజానికి ఎన్నో సంక్రాంతులు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి.. అయితే సౌరమాన సంక్రాంతే ఖగోళ విజ్ఞాన ప్రశస్తమైంది..సూర్యుడు ఒక్కొక్క నెలలో ఒక్కొక్క రాశిలో ఉంటాడు. అలా ధనుస్సు రాశి నుంచి మకరరాశి లోకి ప్రవేశించే సమయమే మకర సంక్రమణం..దీనినే 'సంక్రాంతి' పండుగ అంటారు. దీంతో దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది.. దక్షిణాయణంలో ప్రజలు వానలు, చలి వంటి ప్రకృతి ఒడిదుడుకులకు ఇబ్బంది పడుతారు..కానీ ఉత్తరాయణంలో వానలు తగ్గి, చలి, ఎండ కలసిన ఆనందమైన వాతావరణం ఏర్పడుతుంది. దీంతో ప్రకృతిలో నూతనోత్తేజం కనిపిస్తుంది. ఉత్తరాయణం దేవతలకు పగటి కాలం అని, అందుకే ఆ సమయంలో యజ్ఞ, యాగాలు చేయడం మంచిదని పండితులు తెలుపుతున్నారు.. అందుకే కురుక్షేత్ర యుద్ధంలో అంబులతో అంపశయ్యపై మరణ స్థితిలో ఉన్న భీష్ముడు తన మరణం మకర సంక్రాంతి ఉత్తరాయణం వరకు జీవించేలా అంపశయ్యపైనే ఉండేలా వరం తీసుకుని ఉత్తరాయణం ప్రారంభంలోనే మరణిస్తాడని భారతంలో ఉన్నట్లు చెప్పుతున్నారు..మకర సంక్రాంతి రోజున పల్లెల్లో నెలకొనే సందడిని మాటల్లో చెప్పలేం. పల్లెపడుచులు అందమైన ముగ్గులను దిద్ది ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. వాటిపై మందార, బంతిపూలు ఉంచి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. ముఖ్యంగా పెద్దలను జ్ఞాప్తికి తెచ్చుకోవటం, నూతన వస్త్రధారణతో ఆనందంగా గడపడం, కొత్త అల్లుళ్ళు, ముగ్గుల పోటీలు ఈ పండుగ ప్రత్యేకత..ముత్తైదువులకు పసుపు పోసి ఇంటి పేరంటాలను భక్తి శ్రద్దలతో కొలుస్తారు.. పండ్లు, ఫలహారాలు సమర్పిస్తారు.. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల సందడి, జంగమయ్యల దీవెనలు, భజన బృందాల గానాలాపనల కోలాహలంతో ఇంటిల్లిపాదిని పిల్లా, పెద్దలను ఆనందింపజేసే పండుగ సంక్రాంతి..

**కనుమ పండుగ.. పశువులే రైతుకు అండగ:**
సంక్రాంతి మరుసటి రోజున కనుమ పండుగను పశువులతో కలసి చేసుకుంటారు.. ప్రకృతి దేవుడైన సూర్యనారాయణున్ని ఆరాధించి, పొంగళ్లు పొంగించి, పశువులకు స్నానాలు చేయించి రంగులు, పూలతో అలంకరించి పూజిస్తారు.. ఏడాది పాటు రైతు తన కష్టసుఖాల్లో పాలుపంచుకునే పశువులను పూజించేం దుకు రైతులు ఎంతో ఇష్టపడతారు.. కనుమ రోజు వీటిని సింగారించుకుంటారు..పశువులను అలంకరించాక ఆవుల దొడ్లకు పూజ చేసి తోరణాలు కడుతారు. అదే విధంగా గ్రామంలోని గంగరాతి వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. వీటిని గంగరాతి చుట్టూ మెరవణి చేసాక కొత్త వరిగడ్డి, ఉలవ పొట్టు మేతగా పెడతారు. మారుతున్న వాతావరణానికి తగ్గట్టుగా రైతు ఆరోగ్యాన్ని చూసుకోవాలనే సూక్తి ఈ పండుగలో ఉంది.. అందుకే కనుమ నాడు మినుము తినాలని సామెత ఉంది. ఇందులో ఉండే పోషక విలువలు అన్నదాతను మరింత ఆరోగ్యంగా ఉంచుతాయ.. అయితే ప్రస్తుతం మనిషి జీవితం బిజిగా మారిపోయింది. సరదాగా పండుగ మూడు రోజులు గడుపుదామన్నా అవకాశం లేని వారెందరో.. అందరికి సంక్రాంతి సెలవు రోజే అయినా కనుమ నాడే తిరిగి విధుల్లోకి వెళ్లాల్సి రావచ్చు. రెండు రోజులు అందరితో కలిసి వెళ్లిపోయేందుకు సిద్దమవుతారు.. అయితే ఆ ఆనందం కనీసం మరో రోజు మిగిలి ఉండాలనే ఉద్దేశ్యంతో కనుమ నాడు కాకి కూడా వాలదనే సామెతను పెట్టారు.. అంటే ఆ రోజు ఎక్కడికీ ప్రయాణం చేయకూడదని నమ్మకం..ఇక సాయంత్రం గ్రామాల్లో పశువులకు పరుగు పందాలు నిర్వహిస్తారు..

**సంక్రాంతి పుణ్యకాలం:**
దృక్ పంచాంగం ప్రకారం సంక్రాంతి తిథి జనవరి 14 రాత్రి 8.57 గంటలకు ప్రారంభమవుతుందని వేద పండితులు చెబుతున్నారు.. ఇక మకర సంక్రాంతి పుణ్యకాలం జనవరి 15 ఉదయం 7.15 గంటల నుండి సాయంత్రం 5.45 గంటల వరకు ఉంటుంది.. మొత్తం వ్యవధి 10 గంటల 31 నిమిషాలు.. అంతేకాక మకర సంక్రాంతి మహా పుణ్యకాలం ఉదయం 7.15 గంటలకు ప్రారంభమై ఉదయం 9 గంటల వరకు ముగుస్తుంది.. వ్యవధి 1 గంట 45 నిమిషాలు.. ఈ కాలంలో చేసే దానాలు గొప్ప ప్రయోజనకరంగా ఉంటాయని పురాణాలు చెబుతున్నాయి..

## కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి



(తరువాయి) మత సమరస్యానికి ప్రతీకగా ప్రజలు పాల్గొన్నరన్నారు.స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి పేరు మీద ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతోపాటు దైవ సనాతన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే రూ.కోటితో ఐదెకరాల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని లలితా పరమేశ్వరి ఆలయ నిర్మాణం త్వరలోనే చేపడతామని వారు తెలిపారు.ప్రజల సహాయ సహకారాలు కాటసాని కుటుంబానికి ఎల్లప్పుడు అందించాలని వారు కోరారు.అప్పుడే తాము అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తోడ్పాటు అందించినవారవుతారని వారు పేర్కొన్నారు.అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడం జరిగిందన్నారు.జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు పెద్దపీఠ వేయడం జరిగిందని వారన్నారు.రాజకీయాల్లో కూడా మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించిన మహిళాపక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వారు తెలిపారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ప్రజల చల్లని దీవెనలతో అన్ని కార్యక్రమాలు పూర్తిచేస్తామని ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా మీ కుటుంబంలో ఒక అక్కగా,ఒక చెల్లిగా,ఒక కూతురుగా ఆశీర్వదించి మళ్లీ 2024 ఎన్నికల్లో తన భర్త కాటసాని రామిరెడ్డిని ఆఖండ మెజార్టీతో గెలిపించాలని కాటసాని జయమ్మ నియోజకవర్గ ప్రజలను కోరారు.నియోజకవర్గ ప్రజలందరికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంక్రాంతి పండుగను బనగానపల్లె పట్టణ ప్రజల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్,గాధంశెట్టి వేణుగోపాల్,చక్రపాణి,నూకల విశాలాక్షి,నూకల వాసంతి,గుండా సుప్రజ,గుండా రూప,బండారు లలిత,స్వర్ణలత,ఎస్ఐ పి.రామిరెడ్డి,ప్రజలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కలవర పెడుతున్న రోడ్డు ప్రమాదాలు

- కనిపించని సూచిక,హెచ్చరిక బోర్డులు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని ఆర్‌అండ్‌బి అధికారులు



**తుగ్గలి,జనవరి 14,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలు కలవరానికి గురి చేస్తున్నాయి. మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామం లింగాల వంక సమీపంలో ప్రధాన రహదారిపై నడిరోడ్డుపై పెద్దగోతి ఏర్పడి కోయంబత్తూర్ కడపకు ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీ ఆ గోతిలో పడి రోడ్డు పక్కకు బోల్తా పడింది. అయితే లారీడ్రైవర్,క్లీనర్‌లకు ఏ మాత్రం ప్రమాదం జరుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కనీసం ప్రధాన రహదారిపై పెద్దగోతి ఏర్పడినా ఆర్‌అండ్‌బి అధికారులు సూచిక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ప్రమాదం సంభవించిందని పలువురు అధికారులపై మండిపడుతున్నారు. ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన పెద్దగోతిపై పలు పత్రికల్లో వచ్చిన కథనానికి ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించకపోవడంతో నేడు ఈ ప్రమాదం జరిగిందని ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే అని తేటతెల్లం చేస్తోందని పలువురు వాహనదారులు అధికారులపై మండిపడుతున్నారు. ఆ గోతిలో పడి బైక్‌పై వెళ్తున్న విద్యుత్ లైన్‌మెన్‌తో పాటు మరింతమంది కూడా ప్రమాదానికి గురయ్యారని వాహనదారులు చెబుతున్నారు. అయినను కనికరించని ఆర్‌అండ్‌బి అధికారులు ఆ గోతిని మాత్రం మరమత్తులు చేయలేదని వాహనదారులు చెబుతున్నారు. ప్రదాన రహదారిపై ఏర్పడిన గోతిని పూడ్చాలంటే ప్రాణాలు..గాలిలో కలవాలా..?అంటూ వాహనదారులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గుత్తి-ఆదోని ప్రధాన రహదారి మార్గం గూండా ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే తుగ్గలి నుండి తుగ్గలి రైల్వే స్టేషన్ మార్గం వరకు కూడా భారీ వాహనాల రాకపోకలకు పూర్తిగా రోడ్డు గోతులు ఏర్పడి రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు, పాలకులు గుర్తించి తమ నిర్లక్ష్యాన్ని వీడి రోడ్డు మరమత్తులను చేసి పలుచోట్ల ప్రమాద సూచిక,హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## సింగోటం జాతరకు వెళ్లే భక్తులకు కనీసన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం



**పగిడ్యాల, జనవరి 14,ప్రభాతవార్త :** సింగోటం వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి తిరుణాలకు వెళ్లే భక్తులకు బోటు ప్రయాణంకనీసం సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందనీ నంద్యాల జిల్లా కార్యదర్శి బండి రమణమ్మ, టిడిపి నాయకులు బండి జయరాజు అన్నారు. శనివారం పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో వారు మాట్లాడుతూ గతంలో సింగోట ం జాతరకు నెహ్రూనగర్ ఘూట్‌నుంచి వందలాదిమంది నియోజకవర్గంలోని వివిధగ్రామాలనుండి భక్తులు వెళ్లి సింగోటంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామివారలను దర్శనం చేసుకుని మొక్కుబడులు చెల్లించుకుని వచ్చేవారన్నారు. ఎన్నోసంవత్సరాలుగా అనవాయితీగా కొనసాగుతుందనీ, అయితే ఈసంవత్సరం సింగోటం జాతరకు వెళ్లకుండా చేయడం విచారకరమన్నారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం కృష్ణానదదిదాటి అవలి వద్దున సింగోటం శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతరకు వెళ్లేందుకు బోటు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం కల్పించాలనీ బండి రమణమ్మ, బండి జయరాజు డిమాండ్ చేశారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు

**మంత్రాలయం,నవంబర్ 24,ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని సుంకేశ్వరి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుమంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌బాబు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ లింగప్ప,కురువ కాడప్ప,బోయ హనుమంతు,ఈడిగ గురురాజు,కురువ నాగిరెడ్డి,వడ్ల రమేష్‌తో పాటు మరి కొంతమంది పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు.వీరివద్ద రూ.8527 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**పత్తికొండ,జనవరి 14,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్,ఏఐడబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని చదువుల రామయ్య భవనం నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన రకరకాల రంగవల్లిలు చూపరులను ఆకట్టుకున్నాయి. గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి రూ.5వేలు,రెండో బహుమతి రూ.3వేలు,మూడో బహుమతి రూ.2వేలు అందచేశారు. కన్‌స్ట్రక్షన్ బహుమతులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి చీర,జాకెట్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులతో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య,సీనియర్ నాయకులు భీమలింగప్ప,నబీరసూల్,సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్‌తో పాటు సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి క్రికెట్‌పోటీల్లో ప్రథమస్థానంలో నిలచిన పగిడ్యాల జట్టు



**పగిడ్యాల జనవరి 14,ప్రభాతవార్త :** జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలలో పగిడ్యాల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో నందికొట్కూరు జట్టు, మూడవస్థానంలో మిదుతూరు జట్టు, నాల్గవస్థానంలో జూపాడుబంగ్లా జట్టు నిలిచింది. ప్రథమబహుమతి రూ. 60వేలు, రెండవబహుమతి రూ. 40వేలు, మూడవ బహుమతి రూ. 30వేలు, నాల్గవబహుమతి రూ. 20వేలు ఎపిశాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దాసి సుధాకరరెడ్డి, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, నందికొట్కూరు మార్కెట్‌యార్డు ఛైర్మెన్ రామకృష్ణారెడ్డి, అర్‌సిరెడ్డి విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్స్, క్రీడా శ్రీతోకల పీతాంబరరెడ్డి, పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న, కర్నూలు, నంద్యాల శాప్ కోఆర్డినేటర్స్ పెరుమాల శ్రీనాథ్, రవికుమార్‌లు, క్రీడాకారులు, క్రీడాభిమాలు తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో కాల్చిన జీఓనంబర్ I పత్రాలు



**హొళగుంద,జనవరి 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం జీఓ నంబర్ 1 పత్రాలను నాయకులు భోగిమంటల్లో కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ వీరన్నగౌడ్ మాట్లాడుతూ ఈ జీఓలు అన్ని కూడా రాబోయే రోజుల్లో పార్లమెంట్‌కు, న్యాయవ్యవస్థకు మద్య ఘర్షణ సృష్టించడానికే వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏరకంగా ఉన్నాయో ఒక్కసారి ఈ వైసిపి నాయకులు చూడాలన్నారు. అరాచక శక్తులు న్యాయ వ్యవస్థపైన దాడికి ప్రయత్నిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి పుట్టగతులుండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎర్రిస్వామి,మర్రిస్వామి, తుంబళం గాదిలింగ,జెపి సురేష్,అయ్యప్ప,సింధువలం మల్లి,టిడిపి యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి,టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజు,మల్లికార్జున,సహాయ కార్యదర్శి సురేష్‌శెట్టి తదితరులున్నారు.

## మధ్యాహ్నభోజనంలో మెనును మార్పుచేస్తు ఉత్తర్వులు

**నంద్యాల విద్య, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మధ్యాహ్నభోజన పథకంలో విద్యార్థులకు అందించాల్సిన మెనును మార్పుచేస్తు విద్యాశాఖ మధ్యాహ్నభోజన పథకం డైరెక్టరు డా.నిధి మీనా ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు పాఠశాలలు తెరిచిన అనంతరం ఈనెల 21 నుంచి జగనన్న గోరుముద్దలో సమూల మార్పులు చేస్తు విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సోమవారం హాట్ పొంగళితో పాటు ఉడకబెట్టిన గుడ్డు, విజిటబుల్ పలావ్, ఎగ్‌క్రితోపాటు చిక్కి ఇవ్వాలి, మంగళవారం పులిహోరతోపాటు దొండకాయ చట్నీ, ఉడకబెట్టిన గుడ్డు ఇవ్వాలి, బుధవారం విజిటబుల్ రైస్, అలు కుర్మా, ఉడకబెట్టిన గుడ్డు, చిక్కి ఇవ్వాలి, గురువారం సాంబార్ బాత్, లేదా లెమెన్ రైస్, టమోట చట్నీ, ఉడకబెట్టిన గుడ్డు ఇవ్వాలి, శుక్రవారం ఆకుకూర పప్పు, అన్నంతో పాటు ఉడకబెట్టిన గుడ్డుతో పాటు చిక్కి ఇవ్వాలి. శనివారం అన్నంతోపాటు ఆకుకూరలైన ఆకుకూర, కొత్తిమీర, పాలకూర, కరివేపాకు, పుదీనతో పాటు పప్పుచారు, స్వీట్ పొంగల్ వడ్డించాలి. ఈనెల 21 నుంచి రాష్ట్రమంతటా ఈ ఉత్తర్వులు ప్రతిపాఠశాలలో అమలుచేయాలని అదేశించారు. కొత్తమెను కారణంగా విద్యార్థులకు బలవర్థకమైన పోషకాహారాన్ని అందించేందుకు వీలు కలుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జీఓనంబర్ Iని వెంటనే రద్దు చేయాలి

**దేవనకొండ,జనవరి 14,ప్రభాతవార్త :** ధర్నాలు,బహిరంగ సభలు,ర్యాలీలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి చీకటి జీఓ 1ని వెంటనే రద్దు చేయాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చినటువంటి జీఓ1ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భోగిమంటల్లో జీఓనం.1 పత్రాలను,అలాగే టిడిపి నాయకులు,కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అవలంభిస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న, మలకన్న,మాజీ ఎంపిటిసిలు రామారావు నాయుడు,వీరేష్,ఎంపిటిసి తిమ్మప్ప,సర్పంచ్‌లు భాస్కర్,నాగరాజు గౌడ్,మల్లయ్య,బండ్లయ్య,మస్తాన్, రాజాసాహెబ్,రాజగోపాల్‌గౌడ్,నాగేశ్వరరావు,చాంద్‌భాషా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మకర జ్యోతి

**దేవనకొండ,జనవరి 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మకరజ్యోతిని అయ్యప్ప స్వామి కమిటీ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి నెలలో శబరిమలైలో జరిగే అయ్యప్పస్వామి మకర జ్యోతి ప్రతీకగా ప్రతి ఏటా దేవనకొండలో నిర్వహిస్తారు. మకర జ్యోతిని చూడటానికి మహిళలు, గ్రామప్రజలు, పిల్లలు భారీగా తరలివచ్చి తిలకించారు. అలాగే అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర నుండి మూడు ఆకాశ దీపాలను వదిలారు. అయ్యప్ప స్వామి మకర జ్యోతి స్వరూపంగా అయ్యప్ప స్వామి దర్శనం ఇస్తాడని అయ్యప్ప స్వాములు మకర జ్యోతి నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిట్టు,అయ్యప్ప స్వామి కమిటీ ఛైర్మన్ వేణు మహారాజ్,ఎస్ఐ భూపాలుడు, గురుస్వామి,వీరేష్‌రెడ్డి,అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు చిన్నయ్య శెట్టి, వెంకప్ప,బసవరాజు,శ్రీనివాసులు, రాజశేఖర్,వినోద్,యన్‌టి కుమార్,ప్రసాద్, మల్లి,శివ స్వాములు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జీఓనంబర్ I పత్రాలు దగ్ధం

**తుగ్గలి,జనవరి 14,ప్రభాతవార్త :** మకర సంక్రాంతి పర్వదినం సందర్బంగా పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం వద్దనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు అలాగే బాట తాండాలలో రాష్ట్రంలో సైకో పోవాలి..సైకిల్ రావాలి..అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీఓల పత్రాలు,టిడిపి నాయకులు,కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసుల పత్రాలను టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,తెలుగు మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్‌ల ఆద్వర్యంలో భోగి మంటల్లో దగ్దం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి చీకటి జీఓలను సిఎం జగన్ జారీ చేసి ప్రతిపక్షాల గొంతు నొక్కే యత్నం చేయడం సిగ్గుచేటన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహించి స్వేచ్చగా ప్రజల్లో తిరిగి అధికారం చేపట్టిన తర్వాత వైసిపి ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం జారీ చేస్తున్న జీఓలను హైకోర్టు కొట్టి వేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గమనించక మొద్దు నిద్రపోవడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా వెంటనే జీఓ 1ని రద్దు చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు తాలుకా కార్యదర్శి కొత్తూరు చక్రపాణి,మాజీ ఎంపిటిసి వల్లి వెంకటేష్, తెలుగు రైతు అధ్యక్షుడు మై రాముడు,కృష్ణయ్య,జొన్నగిరి,ఫోటో కృష్ణ,గిరిగెట్ల మల్లికార్జున,గిరప్ప,రాతన కృష్ణమూర్తి,లక్ష్మన్న,రాంపల్లి గ్రామ నాయకులు రామానాయుడు,లాలప్ప,బాట తాండాలో ఎస్‌టి సెల్ జిల్లా కార్యదర్శి రాము నాయక్,ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్,సూర్య తాండ తిరుపాల్‌నాయక్, బాట తండా గ్రామ నాయకులు లక్ష్మణ్‌నాయక్,ఎర్రగుడి మాజీ సర్పంచ్ రాముడు నాయక్,విద్య తండా వెంకట్ నాయక్,శంకర్ నాయక్ తదితరులున్నారు.

## పూర్వపు విద్యార్థుల అత్మీయ సమ్మేళనం



**పగిడ్యాల, జనవరి 14,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాలలో శనివారం (1998-99) సంవత్సరం 10వతరగతి చదివిన పూర్వపు విద్యార్థులు అత్మీయసమ్మేళనం పూర్వపు విద్యార్థుల అధ్వర్యంలో శనివారం పూర్వపు విద్యార్థి మహబూబ్‌భాష అధ్యక్షతన జరిగింది. పూర్వపు విద్యార్థులు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు కాళ్ళకడికి పాధాభివందనాలు చేశారు. మీరు క్రమశిక్షణతో చదువుచెప్పినందు వల్ల ఈ స్థాయిలో ఉన్నామనీ పూర్వపు విద్యార్థులు వారి సేవలను కొనియాడారు. వారు ఏస్థాయిలో ఉన్నారు ఏమీ చేస్తున్నారో సవిరంగా సభాముకంగా వివరించారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. డ్రాయింగ్ టీచర్ నారాయణ, తెలుగు టీచర్ రామిరెడ్డి, లెక్కల టీచర్ సుధాకర్, సోషల్ టీచర్ రవీంధ్రనాథ్‌రెడ్డి, సైన్స్ టీచర్ వెంకటేశ్వర్లు, వెంకట్రామిరెడ్డి, ఇంగ్లీషు టీచర్ భాస్కరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, చౌడేశ్వరీ టీచర్‌లను శాలువాలుకప్పి పూలమాలువేసి ఘనంగా సన్మానం చేసి మోమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ టీచర్ మాట్లాడుతూ 23సంవత్సరాల అనంతరం గురువులను గుర్తుంచుకుని పూర్వపు విద్యార్థులు అత్మీయ సమ్మేళనం నిర్వహించి సన్మానం చేయడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణతో దండించినా మీమేలుకోసమేఅనీ, అయినా మీ చేస్టలు మాకు గుర్తువున్నాయనీ విద్యార్థుల పేర్లు చెప్పడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. హెచ్ఎం తైమూర్‌భాష అనవాయితీగా పూర్వపు విద్యార్థులు అత్మీమ సమ్మేళనం నిర్వహించి విద్యార్థులలో క్రమశిక్షణ, ఉపాధ్యాయులపట్ల గౌరవభావం ఎలా వుందో విశదమతుందనీ పూర్వపు విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ నాగార్జున పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శాశ్వత తాగునీటి పథకాలు

**బి.ఉప్పలూరు(కొలిమిగుండ్ల), జనవరి 14, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందు చూపుతో గ్రామ గ్రామాన శాశ్వత తాగునీటి పథకాలను అందుబాటులోకి తీసుకవస్తున్నట్లు ఉమ్మడి కర్నూల్ జిల్లా జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలంలోని బి.ఉప్పలూరు, నాగిశెట్టిపల్లె గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంకు పనులను పరిశీలించారు. మరోవైపు గ్రామంలో డ్రైనేజీ పనులు, సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలు, నూతన పైప్‌లైన్లు, బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జలజీవన్ కింద గ్రామాల్లో చేపడుతున్న పనులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పలూరు క్రిష్టారెడ్డి, గ్రామసర్పంచ్ ఈశ్వరయ్య, కొట్టం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రాంతాన్ని కాపాడుకుందాం

-ఈనెల 18న నంద్యాల కలెక్టరేట్ ఎదురుగా ధర్మదీక్ష

**నంద్యాల, జనవరి 14, ప్రభాతవార్త:** వెనకబడిన రాయలసీమ, ఉమ్మడి జిల్లాలే కాకుండా ప్రకాశం,నెల్లూరు, తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో అయకట్టుకు సక్రమంగా నీరు అందాలంటే శ్రీశైలం రిజర్వాయర్ వున్న ప్రాంతమైన కర్నూలు జిల్లాలో కృష్ణానది యాజమాన్యబోర్డును ఏర్పాటుచేయాలని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. కృష్ణానది పరివాహక ప్రాంతం నదితో సంబంధం లేని విశాఖపట్నంలో కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనల పట్ల రాయలసీమ సమాజం అందోళనకు గురవుతుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి అనేక మంది ప్రజాప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కర్నూలులోనే కెఆర్ఎంబి ఏర్పాటు చేయాలని లేఖలు రాశారని ముఖ్యమంత్రి స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మనరైతులు, ప్రజాసంఘాల సంఘటితతో తెలుగు గంగ, గాలేరినగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులకు అనుమతులు లేవని ప్రకటిస్తే సమిష్టిపోరాటంతో అనుమతులు సాధించుకున్నామని శ్రీశైలం రిజర్వాయర్‌లో 854 అడుగుల నీటి నిల్వ కోసం పోరాటం చేసి విజయం సాధించామని గుర్తిచేశారు. ఇదే స్ఫూర్తితో రాయలసీమ ప్రాంతం ఏడారి కాకుండా మన బ్రతుకుతెరువు కోసం భావి తరాల భవిష్యత్తు కోసం కర్నూలులోనే కేఆర్ఎంబిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 18న నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద చేపడుతున్న రాయలసీమ ధర్మదీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రైతు ప్రతినిధులతో కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పాణ్యం మండల రైతు నాయకులు ఏర్వ రామిరెడ్డి, బాన రామసుబ్బారెడ్డి, బీరం వెంకటసుబ్బారెడ్డి, పట్నం రాముడు, నిట్టూరి సుధాకర్‌రావు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ సర్పంచ్ ఆకస్మిక మృతి

-పార్టీకి తీరనిలోటు - పార్టీలకతీతంగా పలువురు నివాళ్లు

**నంద్యాల, జనవరి 14, ప్రభాతవార్త:** నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొటికె ఉమా మహేశ్వరమ్మ గత కొద్దికాలంగా గుండె జబ్బుకు గురై ఆకస్మికంగా మృతిచెందింది. మండలంలోని పలు గ్రామాల్లో వీరికి బలమైన బంధువర్గం ఉంది. టిడిపి సర్పంచ్‌గా పనిచేసే సమయం లో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాభివృద్ధికి తోడ్పాడ్డారు. ఆమె మృతి పట్ల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఆళ్లగడ్డ టిడిపి నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలు ఘనంగా నివాళ్ళు అర్పిం చారు. మండలంలోని తేళ్లపూరి, కానాలపల్లె, రాయపాడు, యాళ్లూరు వంటి పెద్ద గ్రామాల పరిధిలో వారికి బంధువర్గం ఉంది. టిడిపి నియోజకవర్గ రైతు సంఘం నాయకుడు కాటంరెడ్డి తులశేశ్వర్‌రెడ్డితో పాటు తేళ్ళపూరి సర్పంచ్ సుధామణిలు నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా గ్రామానికి చేసిన అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని మృతిచెందిన గొటికె ఉమా మహేశ్వరమ్మ భర్త ఈశ్వర్‌రెడ్డికి పలువురు ధైర్యం చెప్పారు.

## అయ్యప్పజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టిన అయ్యప్పమాలధారులు



**ఆదోనిటౌన్, జనవరి14, ప్రభాతవార్త ;** ఆదోని సదాశివనగర్ ఎంఎం కాలనీ మణికంఠ దేవాలయం అయ్యప్పస్వామి దేవస్థానంలో మకర జ్యోతిని పురస్కరించుకుని ఆలయ కమిటీవారు అయ్యప్పజ్యోతి ప్రజ్వలన ఆలయ ప్రాంగణంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 17 మెట్లను పూలమాలలతో అలంకరించి జ్యోతి వెలిగించారు. జ్యోతిప్రజ్వలన కార్యక్రమాలకు సదాశివనగర్ కాలనీవాసులు ఎంఎంకాలనీవాసులు అయ్యప్ప భక్తులు శివస్వాములు భక్తిశ్రద్ధలతో స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుస్వామి మల్లికార్జున, గురుస్వామి తిరుమలగురు స్వామి రామయ్యస్వామి, ఆలయ కమిటీవారు సుబ్బన్న, తిక్కస్వామి, తలారి వెంకటస్వామి, గురుస్వామి, లవకుమార్, భానుప్రకాష్, రంగస్వామి, మురళీమోహన్,కొండయ్య, చింతల నాగరాజు, కళ్యాణ్, శంకర్ పాల్గొన్నారు.

## నడివీదుల్లో కుక్కల వీరంగం

### -పిచ్చి కుక్కల దాడిలో బాలుడికి తీవ్రగాయాలు



**గోనెగండ్ల జనవరి 14 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వీదుల్లో గతకొన్ని రోజులుగా వీది కుక్కలు వీరంగం చేస్తున్నాయి.కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతు వీధుల్లో తిరిగే జనంపై దాడులు చేస్తూ తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయి.గత రెండు నెలలో 55 మంది పై కుక్కలు దాడిచేసిన సంఘటన జరిగింది. శనివారం ఐరన్‌బండ గ్రామంలో బార్గవానంద అనే అరేళ్ల పిల్లవాడిపై పిచ్చికుక్క దాడిచేశాయి.ఈదాడిలో బాలుడికి కాళ్లకు,వెనక బాగంకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.అలాగే గత గురువారం గోనెగండ్లలోని అచ్చుకట్ల వీదిలో అచ్చుకట్ల బాబు(7) అనే రెండవ తరగతి చదువుతున్న బాలునిపై వీది కుక్క దాడి చేసి గాయపరిచింది.దీంతో చికిత్స కోసం బాబు కుటుంబసభ్యులు గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయించారు.జనసంచారం అదికంగా ఉన్న సెంటర్ల దగ్గర,మటన్,చికెన్ దుఖాణాల దగ్గర కుక్కల హంగామా అంతా ఇంతా కాదు.అటువైపు వెళ్లాలంటే పిల్లలు,వృద్దులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.గ్రామాల్లో కుక్కలు వీరంగం చేసున్నాయి.ఆయా పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కుక్క కాటుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 340 (ఎఆర్‌వి)అంటీ ర్యాబీస్ ఇన్‌జెక్షన్‌లు ఉన్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.

## కమనీయం గోదాదేవి కళ్యాణం



**ఆదోనిలీగల్, జనవరి14, ప్రభాతవార్త ;** ధనుర్మాసం ముగింపు సందర్భంగా శనివారం స్థానిక నగరేశ్వరస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి సంఘం ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథ్‌స్వామి కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ముందుగా గోదాదేవి, రంగనాథ్‌స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్దంగా అయ్యవారు, అమ్మవారివైపు భక్తులు కూర్చొని కళ్యాణోత్సవం చేశారు. భక్తులు కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వి.టి.ప్రకాష్, వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, టి.జి.రాంప్రసాద్, మహిళా సంఘం సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## బోగిమంటల్లో చీకటి జిఓ ప్రతులు దహనం



**నంద్యాల హాస్పటల్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా పాలన కొనసాగించాలన్న విధానంతో ప్రతిపక్షాలు ఏవరు కూడ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదని జారీచేసిన జిఓను అఖిలపక్ష పార్టీల అధ్వర్యంలో శనివారం బోగి మంటల సాక్షిగా చీకటి జీఓ కాపీలను దహనం చేశారు. శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షత వహించగా జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, సిపిఎం పట్టణ కార్యదర్శి నరసింహులు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి నరసింహులు, సిఐటియు కార్యదర్శి ఎండి గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్‌వలి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, సోమన్న, జి శ్రీనివాసులు, చౌడప్ప, సలాం మౌలాన, నాగరాముడు, ధనుంజయుడు, సురేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, రాంబాబులు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ నియంత పాలనలో ప్రజాస్వామ్యానికి చెదలు పట్టుకుందని అందుకు రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ హైకోర్టులో పిటిషన్ వేశారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలనకు నిదర్శనంగా ఉన్నాయని విమర్శించారు.ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రజలపై రుద్దితే రాబోయే కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పెరోజు వస్తుందని వెంటనే చీకటి జిఓను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరిముల్లా, చాంద్‌బాష, వెంకటలింగం, పెద్దయ్య, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మన్న కుటుంబాన్ని పరామర్శించిన అమర్‌నాథ్....



**కల్లూరు, జనవరి, 14, ప్రభాతవార్త:**-కల్లూరు మండలం ఏ గోకులపాడు గ్రామ వాస్తైన కురువ జమ్మన్న అనారోగ్య కారణంగా మృతి చెందాడు 70 అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు అమర్‌నాథ్ వారి కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చులకు 5000 రూపాయలు అందించినట్లు ఆయన తెలిపారు ఆయన వెంట సూర్య మల్లయ్య చాంద్‌బాషా అన్నారు.

## అంకిరెడ్డి చెరువులోని మట్టిని అక్రమంగా తరలింపు?

-ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్న తహాశీల్దార్

-ప్రజలు ప్రశ్నిస్తే కలెక్టరు ఉత్తర్వులు అంటున్న రూరల్ సిఐ

-సిఐతో వాగ్వివాదం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



సిఐతో వాగ్వివాదం చేస్తున్న ప్రజలు

**మహానంది, జనవరి 14, ప్రభాతవార్త:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో అంకిరెడ్డి చెరువులో అక్రమ తరలిస్తున్న ఎర్రమట్టిని గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. శనివారం అంకిరెడ్డి చెరువులో అక్రమంగా సుమారు 10 టిప్పర్లతో ఎర్రమట్టిని తరలిస్తుండగా ఎమ్మార్పీఎస్ నాయకులు మధు, లక్ష్మణ్ వెళ్లి అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న నంద్యాల సిఐ రవీంద్ర సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరు అనుమతి ఉందంటూ సిఐ చెప్పడంతో అనుమతులు వుంటే అర్డర్ కాఫీ చూపించండి అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు సిఐతో వాగ్వివాదం దిగారు. సుమారు 50 మంది గ్రామ ప్రజలు, రైతులు అక్రమ మట్టిని అడ్డుకున్నారు. పచ్చని పంటపొలాలు ఎర్రమట్టి అక్రమ రవాణా వల్ల మట్టికొట్టుకుపోతున్నాయని వాటి వల్ల రోడ్డుమీద ప్రయాణివారికి కూడ ఇబ్బందులు వస్తున్నాయని సిఐతో వాగ్వివాదానికి దిగారు. సంఘట స్థలం నుంచే ఎమ్మార్పీఎస్ నాయకులు తహాశీల్దార్‌కు ఫోన్‌లో సంప్రదించగా మట్టి తరలింపుపై ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు చెప్పారు. అయితే అధికారపార్టీకి చెందిన కొంత మంది నాయకులు మట్టిని అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారని వారు అరోపించారు. మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తు లక్షల రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్‌నాయకులు మాట్లాడుతూ ప్రతినిత్యం ఎ క్రమట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈవిషయంపై నంద్యాల రూరల్ సిఐ రవీంద్రను వివరణ కోరగా నంద్యాలలోని మున్సిపాలిటికి సంబంధించిన మొక్కలు నాటేందుకు మట్టిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కలెక్టరు ఉత్తర్వులున్నట్లు సిఐ తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తే ప్రజలే తిరగబడతారు



**పత్తికొండ, జనవరి14, ప్రభాతవార్త:** ప్రభుత్వం పౌర హక్కులకు భంగం కలిగించే విధంగా రాజ్యాంగ హక్కులను కాలరాస్తే పుట్టగతులుండవని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు.పత్తికొండ నాలుగు స్తంభాల మండపం వద్ద జీవో నంబర్ 1 కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో నంబర్ 1 ఉత్తర్వులను రద్దు చేయాలని జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర,ఓదార్పు యాత్ర,రోడ్‌షోలు,రోడ్డు పై సభలు,సమావేశాలు,దీక్షలు చేయవచ్చని కాని జగన్ అధికారంలో ఉంటే ప్రతిపక్షాలు పాదయాత్రలు,రోడ్‌షోలు చేయకూడదా అని ఆయన అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం హరించే విధంగా జీవో నంబర్ 1ని తీసుకువచ్చారన్నారు.రాష్ట్ర ప్రజలు వైసీపీకి 151 సీట్లు ఇస్తే దానిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఐఎఎస్‌లు ఉన్నప్పటికి ప్రభుత్వ సలహాదారులుగా అనేక మందిని నియమించుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రతిపక్షాల పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నరన్నారు.రాష్ట్రంలో మద్యం మాఫియా,ఇసుక మాఫియా రాజ్యమేలుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసీపీకి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.వైఎస్సార్ జలకళ కింద ఉచితంగా బోర్లు వేస్తామని చెప్పి దానిని గాలికి వదిలేశారని అలాగే వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తున్నారని ఆయన ఆరోపించారు.నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేన్లు లేవని,అవ్వ తాతలకు నిబంధనల పేరుతో పెన్షన్‌ను తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు.సచివాలయ వ్యవస్థలో డిజిటల్ లైబ్రేరిని ఏర్పాటు చేస్తామని ఒక్క లై బ్రేరిని ఏర్పాటు చేయలేదన్నారు.ఈ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేయకుండా పోలీసుల ద్వారా పరిపాలన చేస్తున్నారన్నారు.వైసీపీకి ప్రజాస్వామ్యంలో 151సీట్లు ఇస్తే పోలీసుల ద్వారా పరిపాలన సాగిస్తున్నరన్నారు.ఇలాంటి ప్రభుత్వాలకు రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ,ప్రజా సంఘాల నాయకులు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,రాజా సాహెబ్,కృష్ణయ్య,నెట్టేకంటయ్య, రంగన్న,సుంకన్న,

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**పత్తికొండ, జనవరి14, ప్రభాతవార్త:** మండలంలో పేకాటడుతున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ మురళీమోహన్ తెలిపారు.వివరాల మేరకు మండలంలోని ఎంఎం తాండా దగ్గర 8 మంది వ్యక్తులు పేకాటడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి వారి వద్ద నుండి రూ.22,160ల నగదు స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు అయిన పేకాట,మద్యం అక్రమ రవాణా వంటి వాటికి పాల్పడితే వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అటువంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందివ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఆర్థిక సహాయం



**పత్తికొండ, జనవరి14, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000-2002బ్యాచ్‌కి సంబంధించిన మిత్రుడు బీమ్లానాయక్ మరణించడంతో ఆయన కుటుంబానికి పత్తికొండ మండలం మర్రిమానుతాండకు చెందిన బీమ్లా నాయక్ కుటుంబానికి తమ స్నేహితులు ఆర్థిక సహాయం రూ.30వేలు అందించడం జరిగింది.మిత్రులు ఆయన కుటుంబానికి భవిష్యత్తులో వారి పిల్లలు చదువుకోవడానికి ఆర్థిక సహాయం బీమ్లా నాయక్ స్నేహితులు 2000-2002 సంవత్సరానికి సంబంధించిన బ్యాచ్ అందించారు.బీమ్లా నాయక్ ప్రమాదంలో మరణించడంతో స్నేహితులు వారి కుటుంబానికి అండదండలుగా ఉంటామని మిత్రులు సింగం శ్రీధర్,తలారి బ్రహ్మయ్య,రాజేష్,కృష్ణ,కౌలుట్ల,షేక్షా,నాగరాజు మిత్ర బృందం బంధువులు రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## వాహనాల పార్కింగ్ పరిశీలన

**మహానంది, జనవరి 14, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో త్వరలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహనాల పార్కింగ్ స్థలాన్ని రూరల్ సిఐ రవీంద్ర, మహానంది ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. టోల్‌గేట్ నుంచి పెద్ద నంది వరకు కొత్తగా వాహనాల పార్కింగ్ నిలుపుకునేందుకు స్థలాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే ఆ పార్కింగ్ స్థలంలో నాలుగు చక్రాల వాహనాలు, రెండు చక్రాల వాహనాలు పక్కపక్కనే పార్కింగ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఆలయ ఏఇఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అఫీసు అవరణలో బోగిమంటలు

**కర్నూలు న్యూసిటి, జనవరి 14, ప్రభాతవార్త:** బోగి పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అఫీసు అవరణలో బోగి మంట వేసి అందులో జిఓ నం.1ని రద్దుచేయాలని జిఓ కాపీలను తగలబెట్టారు. ఈసందర్భంగా కర్నూలు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాత్రికి రాత్రి తెచ్చే జిఓలను వెంటనే రద్దుచేయాలని, జిఓ నం.1ని రద్దుచేసి బ్రిటీష్‌కాలం నుంచి వస్తున్న స్వాతంత్ర్యాన్ని కొల్లగొట్ట రాదని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు లేకుండా చేయకూడదని జగన్‌మోహన్‌రెడ్డికి హితబోధ చేశారు. ఇలాంటివి పునరావృతం జరిగితే ప్రజలు తగిన బుద్ధిచెబుతారని సోమిశెట్టి హెచ్చరించారు. కార్యక్రమంలో నాగరాజు యదవ్, చంద్రకళాబాయి, రానా, అబ్బాస్, ధదూర్ జేమ్స్, హనుమంతరావు చౌదరి, సత్రం రామకృష్ణుడు, రామాజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కడమే జిఓ.నెం.1

**-భోగిమంటల్లో జిఓ ప్రతులను కాల్చిన తెదేపా,సిపిఐ పార్టీల నాయకులు..**

**వెల్దుర్తి, జనవరి14, ప్రభాతవార్త :** ప్రశ్నించే గొంతులను నొక్కడమే జిఓ.నెం.1 ఉదే్దశ్యమని తెదేపా మండల అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయం ఆవరణలో శనివారం బలరాంగౌడ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెదేపా నాయకులు,కార్యకర్తలు ఆ జిఓ ప్రతులను బోగిమంటల్లో వేసి కాల్చి బూడిద చేశారు.అదేవిధంగా పట్టణంలోని ఎస్సీ కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ ఆధ్వర్యంలో నాయకులు భోగిమంటల్లో ఆ జిఓ ప్రతులను వేసి కాల్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆ జిఓను తక్షణమే రద్దు చేయాలని లేనిపక్షంలో ప్రజాఉద్యమం తప్పదన్నారు.ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పాలన విషయంలో ప్రశ్నించేందుకు వీలు కాకుండా తీసుకొచ్చిన జిఓను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ జడ్పీటిసి ఐజయ్య,చిన్నగోపాల్‌గౌడ్,యం.బజారు,రామచంద్రనాయుడు,మోష,రఘులరెడ్డి,రాంబాబు,రాఘవేంద్రగౌడ్,ప్రసాద్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు,ఏఐఎస్ఎఫ్ నాయకులు అడవిరాముడు,గోపి,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభగవాన్ బాలసాయిబాబా కృషితో అధ్యాత్మిక కేంద్రంగా కర్నూలు



**కర్నూలు విద్య, జనవరి 14, ప్రభాతవార్త:** శ్రీభగవాన్ బాలసాయిబాబా 62వ పుట్టిన రోజును ఏర్పాటు చేసిన ప్రపంచశాంతి సదస్సుకు మేయర్ బి వై రామయ్య, ఎస్వి విజయ మనోహరి, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మదనగోపాల్, కెవి సుబ్బారెడ్డి, విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు సాయిరెడ్డి, జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయ మనోహరి మాట్లాడుతూ మానవ సేవనే పరమావధిగా భావించి కర్నూలు నగరంలో సేవా కార్యక్రమాలతో పాటు అధ్యాత్మిక శోభను తెచ్చిన మహనీయులు బాలసాయిబాబా అన్నారు. అలాగే సెంట్రల్ ట్రస్టీ రామరావు మాట్లాడుతూ కర్నూలు నగర మంచినీటి కొరకు రూ.10 కోట్లు సహాయం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలకు టైలరింగ్ మిషన్లు, రజకులకు ఐరన్ బాక్స్‌లను అందజేశారు.

## బోగి మంటల్లో జీవో నెం1 కాఫీలు దహనం

**గోనెగండ్ల జనవరి 14 ప్రభాతవార్త :** ప్రధాన రహదారులు,కూడళ్ల వద్ద రోడ్డు షోలు,సభలు,సమావేశాలు,నిరసన కార్యక్రమాలు పోలీసులు అనుమతి లేకుండా చేయకూడదన్న జీవో నెం1ని నిరసిస్తు గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు శనివారం బోగి మంటల్లో జీవో నెం1 కాఫీలను దహనం చేశారు.ఈ సందర్బంగా మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు,టౌన్ అధ్యక్షులు రమేష్‌నాయుడు,బేతాళ బడేసాహెబ్,నూరఅహ్మద్,అడ్వకేట్ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ జీవోనెం1ని హైకోర్టు నిలిపివేసిందని ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెప్పుపెట్టు లాంటిదని వారన్నారు.ప్రభుత్వం నిరంకుశత్వానికి వ్యతిరేఖంగా జీవో దహన కార్యక్రమం నిర్వహిస్తుమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫక్రుద్దీన్,ఉపసర్పంచ్ ఖాసీంవలి,మదీన,వెంకటేశ్వర్లు,ఫకృద్దీన్, రంజాన్,ఐరన్‌బండ టీడీపీ నాయకులు చిన్నపెద్దయ్య,వలిసాహెబ్,అల్లసాహెబ్, చిన్న రంగూల్ భాషా,అల్లభకాష్, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**అవుకు, జనవరి14, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.పట్టణంలోని మండల పరిషత్ ఆవరణంలో అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి సమక్షంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ముగ్గులు వేయడం ఒక కళ అని ఇలాంటి కళ వలన మన సంస్కృతి,సంప్రదాయాలు గౌరవించబడతాయని ఆమె తెలియజేశారు. వారసత్వంగా వస్తున్న తెలుగువారి సంస్కృతి,సంప్రదాయం ఉట్టిపడినట్లు చేసిన ఏర్పాట్లు అచ్చం పల్లెటూరి వాతావరణాన్ని గుర్తుకు తెచ్చాయని ఆమె తెలియజేశారు.అదే విధంగా ప్రజలకు చల్లా కుటుంబం తరుపున భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.మరియు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి విజేతలకు చల్లా శ్రీలక్ష్మి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో చల్లా విక్రాంత్‌రెడ్డి,అవుకు సర్పంచ్ మందా గుర్రమ్మ,జడ్జిలుగా మదర్‌మోడల్ హైస్కూల్ ఉపాధ్యాయులు సుగుణ,సుకన్య,వహీదాబీ మరియు ప్రజలు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన 27వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మికాంతరెడ్డి



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ దండు లక్ష్మికాంతరెడ్డి,నాగేంద్ర

**కల్లూరు, జనవరి14, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని కృష్ణానగర్‌లో 27వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మికాంతరెడ్డి వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో 27వ వార్డు ఇన్‌చార్జ్ సాయి మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దండు లక్ష్మికాంతరెడ్డి మాట్లాడుతూ వార్త దినపత్రికకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని అలాగే వార్త దినపత్రిక ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.అలాగే 27వ వార్డు సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి,నాగేంద్ర,భాస్కర్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ,నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగలో ప్రజలందరూ సుఖసంతోషాలతో,పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు.నూతన సంవత్సరంలో వచ్చిన ఈ సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో వెలుగులు తీసుకురావాలని బీసీ రాజారెడ్డి ఆకాక్షించారు.

## ఇంటింటా భోగి భాగ్యం....

- మండలవ్యాప్తంగా సంక్రాంతి పండగ శోభ
- భోగిమంటలు వేసుకున్న ప్రజలు
- ఇళ్ల ముంగిట రంగురంగుల రంగవల్లులు



**గడివేముల, జనవరి14, ప్రభాతవార్త ;** తెలుగు ప్రజలు అత్యంత ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండగల్లో ఒకటి సంక్రాంతి. ఈ పండగ మూడు రోజులు జరుపుకుంటారు. తొలిరోజు భోగితో గడివేముల మండలవ్యాప్తంగా సంక్రాంతి పండగ సందడి నెలకొంది. కొత్త అల్లుళ్ళు, ఆడపడుచుల రాకతో ఇళ్లన్నీ కళకళ్లాడుతున్నాయి. శనివారం తెల్లవారుజామున ప్రజలు భోగి స్నానం ఆచరించి ఉత్సాహంగా భోగభాగ్యాలు ప్రసాదించాలని లక్ష్మీదేవిని స్మరిస్తూ భోగి మంటలు వేసుకున్నారు. మహిళలు చలిని సైతం లెక్కజేయకుండా ఇళ్ల ముందట పండగ సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆవు పేడతో అలికి రకరకాల రంగులను వేసి వాటికి రంగులు అద్ది గొబ్బెమ్మలు ఉంచి, వాటిలో నవధాన్యాలు పోసి, పుష్పాలు సమర్పించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో వ్యక్తి మృతి

- పరామర్శించిన ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



**ఆదోనిటౌన్, జనవరి14, ప్రభాతవార్త ;** ఆదోని మండలంలోని పెద్దతుంబలం గ్రామంలో బేడ బుడగజంగాల విభూతి సైకిల్ బంగారప్ప బ్రెయిన్ స్ట్రోక్‌తో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పెద్దతుంబలం గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా బాధితా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురునాథ్‌రెడ్డి, బసవరాజు, వీరరాజు, శివరాజు, చిన్నబంగారప్ప, బుడగజంగాల కల్లూరు జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవోను న్యాయస్థానం తాత్కాలికంగా కొట్టివేయడం శుభపరిణామం



**కౌతాళం, జనవరి14, ప్రభాతవార్త ;** చీకటి జీవోను న్యాయస్థానం తాత్కాలికంగా కొట్టివేయడం శుభ పరిణామమని టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. ఈమేరకు శనివారం కౌతాళంలో టీడీపీ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నంబర్ 1 కు వ్యతిరేకంగా నినాదాలు తెలిపారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉలిగయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జగన్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా తూట్లు పొడుస్తూ తెచ్చిన జీవోను ఇప్పటికైనా ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజా హక్కులను కాలరాసే హక్కు జగన్‌కు లేదని స్పష్టం చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా భగవంతుడు జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించేలా చూడాలని దేవుడిని ప్రార్థించారు. చీకటి జీవోలను అణిచివేయాలని చూస్తున్న జగన్ ముందు విభజన హుక్కుల చట్టం హామీల అమలు చేయాలని హితవు పలికారు. కోర్టు ఎన్ని మొట్టికాయలు వేసినా మారలేదన్నారు. చీకటి జీవోను భోగి మంటల్లో కాల్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేశాయి నరసింహా, మూర్తిస్వామి, సిద్ధప్ప, కురుబ వీరేష్, కృష్ణా, చంద్ర, శ్రీరాములు, రామలింగ, రహమాన్, లింగేష , వలి, కృష్ణ, గొట్టయ్య, శ్రీరామ్ పాల్గొన్నారు.

**SANTHIRAM COLLEGE OF PHARMACY**
(Approved by AICTE & PCI, New Delhi – Affiliated to JNTUA, Anantapuram)
NH 40, Nandyal – 518501, Kurnool Dist, AP. **Web:srcpnandyal.com**
**B.PHARM & PHARM.D SPOT AND CAT 'B' ADMISSIONS 2022-23**
For a few unreported / vacant seats in **B.Pharm & Pharm.D Cat 'A' and Cat 'B'** after the completion of final phase counseling of this Institution. The interested, eligible candidates can attend along with all their educational proofs on **17/01/2023**, by 4.00 pm at Principal's office. The admissions will be made as per the guidelines of the convener, EAPCET-2022.
Contact : 9866308468 **PRINCIPAL**

## ప్రజలంతా భోగభాగ్యాలతో పండుగ చేసుకోవాలి



ముగ్గును వేస్తున్న ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, జనవరి14, ప్రభాతవార్త** ప్రజలంతా భోగభాగ్యాలతో సంక్రాంతి సంపదలతో, కనుమ కనువిందుగా పండుగ చేసుకోవాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. ఆమె కర్నూలులోని తన స్వగృహం ముందు భోగి పండుగ సందర్భంగా శనివారం సంక్రాంతి ముగ్గును రంగుల హరివిల్లుతో వేసి గొబ్బెమ్మలు ఉంచి పూజలు చేశారు. ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి భోగిమంటలు వేశారు. ఆ భోగిమంటల్లో రాష్ట్ర ప్రజల చెడును కోరుకునే ప్రతిపక్షాల వారి ఆలోచనలు కాలి బూడిద కావాలని ఆ దేవున్ని కోరుకున్నాన్నారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు, దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులకు ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మోటార్ సైకిళ్ళ దొంగ అరెస్టు

**కుటుంబ అవసరాల కోసమే మోటార్ సైకిళ్ళ దొంగతనాలు**



దొంగ అరెస్టును వెల్లడిస్తున్న సిఐ రవీంద్ర

**నంద్యాల క్రైం, జనవరి 14, ప్రభాతవార్త:** పట్టణంలో పలు ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడిన షేక్ మహమ్మద్ వలి పోలూరు రోడ్డు వద్ద నిలబడి ఉండగా పోలీసుల జీపును చూసి పారిపోవడం ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు విచారించగా మోటార్ సైకిళ్ళకు దొంగతనాలకు పాల్పడే వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేసి అతని నుండి రూ.2.20 లక్షల విలువగల మోటార్‌సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడు బైక్ మెకానిక్‌గా జీవనం సాగించేవాడు. గత ఏడాది నుంచి మోటర్‌బైక్ షాపు సరిగా జరగకా, కుటుంబం గడువక, అప్పులు అధికమయి దొంగతనాలకు పాల్పడడానికి ఎంచుకున్నట్లు సిఐ రవీంద్ర తెలిపారు. శనివారం తాలూక అర్బన్ పిఎస్‌లో విలేఖరుల ముందు దొంగ వివరాలను వెల్లడించారు. నంద్యాల ఆర్టీసి బస్టాండ్ అవరణలో పార్కింగ్ చేసిన హెచ్‌ఎఫ్, ఆత్మకూరు బస్టాండ్‌లో వుంచిన హీరో హోండా ఫ్యాసన్, స్ప్లెండర్‌ప్లస్, ప్రభుత్వాసుపత్రిలో అవరణలో ఉన్న హీరో హోండా, శాంతిరాం అసుపత్రి నందు పార్కింగ్ చేసిన హెచ్‌ఎఫ్ డీలక్స్ బ్లాక్ బండి మోటార్ సైకిళ్ళను దొంగలించారని తెలిపారు. విచారణలో దొంగతనాలకు పాల్పడిన వాటిపై పోలీసుల ముందు వెల్లడించారని తెలిపారు. ఈసమావేశంలో ఎస్ఐ నాగరాజు, ఎఎస్ఐ మురహరి సుదీష్, హెడ్‌కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లుకు అప్రమత్తంగా ఉండాలి : లవన్న

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి14, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలకు అధికారులు పనుల నిర్వహణ ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న శనివారంనాడు అదికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 11 నుండి 21 వ తేది వరకు శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన లడ్డూ ప్రసాద విక్రమ కేంద్రాలు, అన్నప్రసాద వితరణ భవనం, ఆర్జితసేవా కౌంటర్లు, క్యూకాంప్లేక్స్‌లు మొదలైన వాటిని పరిశీలించి అయా విభాగాలకు చేందిన ఆదికారులకు తగిన సూచనలు చేసారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కలుగకుండా అన్ని ఏర్పాట్లు భక్తులకు సౌకర్యావంతంగా ఉండాలని ఆదికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు, డిఈఈ నరసింహరెడ్డి, పర్యవేక్షకురాలు దేవిక, రెవిన్యూ విభాగపు పర్యవేక్షకులు అయ్యన్న, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రాతకోటలో శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర్వమివారల రథోత్సవం



**పగిడ్యాల, జనవరి 14, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిని శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వరస్వామి రథోత్సవం అదివారం సాయంత్రం వుంటుందనీ నిర్వాహకులు శనివారం తెలిపారు. శనివారం సాయంత్రం ప్రభోత్సవం గ్రామంలోని పురవీదులగుండా తిప్పారు. అదివారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఏ తొగురు అర్థర్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి , శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి వివిధపార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు పాల్గొంటారన్నారు. రథోత్సవ కార్యక్రమంలో అందరు పాల్గొనాలనీ నిర్వాహకులు కోరారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్య్ శిల్పా

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి14, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారంనాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకునా న్నరు. ఈక్రమంలో వారికి ఆలయ రాజగోపురం వద్ద కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, అర్చకస్వాములు సంప్రదాయ బద్ధంగా సాదర స్వాగతం పలికారు. తదుపరి ఆదికారులు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న శేషవస్త్రలతో సత్కరించి, లడ్డూప్రసాదాలు అందజేసారు.



## ఉపాధ్యాయ సంఘాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో వున్న అభ్యర్థులు నజరానాలు చూపారన్న అరోపణలు?**





**నంద్యాల విద్య, జనవరి 14, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ లిస్టు తయారయింది. మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పలువురు అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి ఎన్నుకున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులు ఉపాధ్యాయ సంఘాల ప్రాపకం కోసం పోటీపడడం విశేషం. గత అరుసంవత్సరాల క్రితం జరిగిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీపడిన అభ్యర్థుల్లో అన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో కత్తి నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. 2023 మార్చిలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో పలువురు పోటీలో ఉండడ విశేషం. ప్రస్తుత ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డితో పాటు బహుజన టీచర్స్ ఫెడరేషన్ అభ్యర్థి రిటైర్డు హెచ్‌ఎం రామశేషయ్య, ఒంటేరు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర హెచ్‌ఎం సంఘం అధ్యక్షుడిగా ఉంటూ స్వచ్ఛంద పదవీవిరమణ చేసిన నారాయణరెడ్డితో పాటు రూపాయి డాక్టరుగా పేరుపొందిన డా.చామల అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డితో పాటు రామచంద్రారెడ్డి మరికొందరు వ్యక్తులు రంగంలో ఉన్నారు. పోటీ రసవత్తరంగా కొనసాగుతుంది. అధికారపార్టీ అయిన వైసీపీ, ప్రతిపక్షపార్టీ అయిన టిడిపిలు ఈఎన్నికపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. ఓటర్ల నమోదులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని సంఘాలు అరోపిస్తున్నాయి. నిబంధనల మేరకు పిఎఫ్, జిఐఎస్ వున్న ప్రవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, కెజిబివి, మోడల్‌స్కూల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంటు అందరికి ఓటు హక్కు ఉంటుంది. అయితే ప్రభుత్వం అనర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాయని, బోగస్ ఓట్లు కోకోళ్ళలుగా పుట్టుకోచ్చాయని అన్ని ఉపాధ్యాయ సంఘాలు పలు అరోపణలు చేశాయి. పోటీలో ఉన్న అభ్యర్థులైన కత్తి నరసింహారెడ్డికి ఎస్టీయు, యూటిఎఫ్, రూటా, ఉర్దూ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇవ్వగా, బహుజన టీచర్స్ అసోసియేషన్ తరుపున వున్న డి రామశేషయ్యకు ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘంతో పాటు మరికొన్ని సంఘాలు, రూపాయి డాక్టరుగా ఉన్న డా.చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డికి ఏపీటిఎఫ్1938, ఆర్‌యుపిపి, ఎపీపిఇటి, ఎస్ఎఫ్ఇ, బిసి ఉపాధ్యాయ సంఘాలతో పాటు మరికొన్ని సంఘాలు, రాష్ట్ర గజిటెడ్ హెచ్‌ఎంగా స్వచ్ఛంద పదవీవిరమణ చేసిన జి నారాయణరెడ్డికి గజిటెడ్ హైస్కూల్ హెచ్‌ఎంల సంఘంతో పాటు మరికొన్ని సంఘాలు మద్దతు ఇస్తున్నాయి. ఒంటేరు శ్రీనివాసరెడ్డికి ఆర్‌జెయుపి సంఘం, ఎపీటిఎఫ్257, సిపిఎస్ సంఘంతోపాటు మరికొన్ని సంఘాలు మద్దుతు ఇస్తున్నాయి. రామచంద్రారెడ్డికి ప్రభుత్వ మద్దతుతో పాటు మరికొన్ని సంఘాలు, లెక్చరర్‌ల సంఘాలు, అసోసియేట్ సంఘాలు మద్దతు ఇస్తున్నాయి. వీరితో పాటు మరికొందరు కూడ రంగంలో ఉన్నారు. ఉపాధ్యాయ సంఘాలు తలోదారి ఎంచుకున్నాయి. పోటీలో వున్న అభ్యర్థులు అయా సంఘాల తాయిళాలు, నజరానాలు, భవన నిర్మాణాలు నిర్మిస్తామన్న హామిలతో సంఘాలు మద్దతునిచ్చినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి.

**సమస్యల హామిలు నేరవేర్చేవారికే మద్దతు:** పోటీలో ఉన్న అభ్యర్థులు గెలవాలంటే మొదటి ప్రాధాన్యత ఓటుతో పాటు ద్వితీయ, తృతీయ ప్రాధాన్యత ఓట్లు అవసరమవుతాయి. శాసన మండలి పునరుద్దరణ తరువాత మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. గెలిచినవారు విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలుపుతారు. కెజిబివిలు ఏర్పడి 16 సంవత్సరాలు గడిచినా కనీస వేతనానికి నోచుకోలేదు. ఆర్థికదోపిడికి గురవుతున్నారు. పని ఎక్కువ, జీతం తక్కువ, మోడల్‌స్కూల్స్‌లో సమస్యలు అలాగే ఉన్నాయి. పాఠశాలల్లో యాప్స్‌ద్వారా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తు మానసిక అందోళనకు గురవుతున్నారని అరిచిగిపెట్టినా ఏవరికి పట్టడం లేదు. 3,4 5 తరగతుల విలీనం ద్వారా ప్రాధమిక విద్యారంగం అస్తవ్యస్తంగా మారిందని చెప్పినా పట్టించుకున్నవారు లేరని ఉపాధ్యాయ ఓటర్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు, డిఎ, డిఆర్ అరియర్స్, పిఆర్‌సీ అరియర్స్ వంటి సమస్యలతో ఉపాధ్యాయ లోకం అందోళన వ్యక్తం చేస్తుందని ఓటర్లు మదనపడుతున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఏవరైతే కృషిచేస్తారో వారికి మామద్దతు ఉంటుందని ఓటర్లు పేర్కొంటున్నారు.

## మనుగూర్ నుంచి బెల్గాంకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు హర్షణీయం

– ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నథాడ్ ఇస్మాయిల్



**ఆదోని, జనవరి 14, ప్రభాతవార్త :** మనుగూర్ నుంచి బెలగాంకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్, వైసిపి మైనార్టీ నాయకులు నథాడ్ ఇస్మాయిల్, మాజీ కౌన్సిలర్ నథాడ్ ఖాతున్‌బీలు అన్నారు. శనివారం నథాడ్ ఇస్మాయిల్ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా నథాడ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కరోనా సమయంలో ట్రైన్‌లు రద్దు చేయడం జరిగిందని అయితే ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సహకారంతో ట్రైన్ నంబర్ 07336 గల రైలు మనుగూర్ నుంచి బెలగాంకు స్పెషల్ ట్రైన్ వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదోని నుండి బళ్లారి, హుబ్లీకి వెళ్లే ప్రయాణికులు గుంతకల్‌కు వెళ్లి అక్కడ నుండి బళ్లారి, హుబ్లీకి వెళ్లే వారన్నారు. ప్రయాణికులు గుంతకల్ నుండి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్పెషల్ ట్రైన్‌ను ఏర్పాటు చేయడంతో బళ్లారి, హుబ్లీకి వెళ్లే ప్రయాణికుల కష్టాలు తీర్చారన్నారు. ఈ రైలు భద్రాచలం టు బెల్గాం వయా సికింద్రాబాద్, రాయచూర్, ఆదోని, గుంతకల్, బళ్లారి, హోస్పేట్ మీదుగా హుబ్లీకి వెళ్తుందన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి ఈ స్పెషల్ ట్రైన్ నడుస్తుందన్నారు. ఆదోని నుండి బళ్లారి, హుబ్లీకి బస్సుకు వెళ్లాలంటే ఎక్కుడ ఖర్చు, ఎక్కువ సమయం పట్టేదని ఈ రైలు ఏర్పాటు చేయడంతో ఖర్చు, సమయం రెండు తగ్గాయన్నారు. ఈ స్పెషల్ ట్రైన్ ఆదోని నుండి వెళ్లేందుకు సహకరించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు నసీరుద్దీన్ పటేల్, రైల్వే జిఎం, డిఆర్‌ఎంలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రైల్వే స్టేషన్‌లో మెడికల్ షాపును ఉండేలా చూడాలని ఎమ్మెల్యే సాయి, రైల్వే జిఎం, డిఆర్‌ఎంలను కోరారు. ఆదోని రైల్వే స్టేషన్‌లో వృద్ధులు, వికలాంగుల కోసం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి రైల్వే మెంబర్‌గా నియమితులవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి భోగి, మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న గుండం శేషిరెడ్డి కుటుంబం



**బనగానపల్లె, జనవరి14, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండవ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జునస్వామిని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. శ్రీశైలంలో జరుగుతున్న ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా గుండం శేషిరెడ్డి ఆయన సతీమణి గుండం సరోజమ్మ, కుమారుడు గుండం శ్రీకాంత్‌రెడ్డి, కోడలు గుండం గిరిజా, అల్లుళ్ల, కూతుర్లు రవికాంత్‌రెడ్డి, సుజాత, కరుణాకర్‌రెడ్డి, సంధ్యారాణి దంపతులు శైశ్రీలం మల్లికార్జునస్వామి మరియు శ్రీ భ్రమరాంబికాదేవిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేత గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధితో రైతులు ఆనందంగా ఉండాలని శ్రీశైల మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## వాడ వాడ దగ దగ మన్న బోగి మంటలు



బోగిమంటను వెలిగిస్తున్న మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డం కుటుంబము

**కోవెలకుంట్ల, జనవరి 14, ప్రభాతవార్త :** బోగిసంక్రాంతి సంబరాలు వాడ వాడ బోగి మంటలు దగ దగ మన్నాయి. సుంక్రాంతి పండుగ అంటే హిందువులకు అతిపవిత్రమైన పండుగ ఈపండుగను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. కొత్త కోడలు కొత్త అళ్లులతో ఈ పండుగను ఎంతో అనందోత్సవాల మద్య నిర్వహించారు. అందులో బాగంగా శనివారము బోగీ పండగ కావడముతో కోవెలకుంట్ల డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో వాడ వాడ ఈ బోగీ మంటలు దగ దగమన్నాయి. అలాగే ఉదయానే స్త్రీలు ఇళ్ల ముంగిట చేసిన ముగ్గులు అందరినీ అకట్టుకున్నాయి. అలాగే స్త్రీలు ముగ్గులు వేస్తుండగా పురుషులు బోగీ మంటలు వేలిగించారు. దీనితో సంక్రాంతి పల్లెలకు అందన్ని ఇచ్చింది. ఏ వీదిలో, ఏ ఇంటి ముంగిట చూసిన బోగి మంటలు కనిపించారు.

## ఘనంగా భోగి పండుగ సంబరాలు

– భోగి మంటల్లో వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక జీవో నంబర్ 1 ప్రతాలను దగ్ధం చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



భోగి మంటల్లో జీవో నంబర్ 1 పత్రాలను వేసి దగ్ధం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, టీడీపీ శ్రేణులు

**బనగానపల్లెరూరల్, జనవరి14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహం నందు భోగి పండుగ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భోగి మంటల్లో జగన్ బొమ్మతోపాటు అతను తెచ్చిన జీవో నంబర్ 1 పత్రాలను వేసి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికి ముందుగా భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హోరాహోరీగా బండలాగుడు పోటీలు

– బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**గడివేముల, జనవరి14, ప్రభాతవార్త ;** సంక్రాంతి పండగను పురస్కరించుకుని గడివేముల మండలం ఆళ్లగడ్డ గ్రామంలో వృసభాల బండలాగుడు పోటీలను శనివారంనాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఆరుపల్ల విభాగానికి చెందిన ఎడ్ల బండలాగుడు పోటీల్లో రోళ్లపాడు డాక్టర్ పేరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన ఎడ్ల జత రూ.30 వేలు నగదును గెలుచుకోగా, ఆర్కేరెడ్డిబుల్స్ వంగూరు అనూషరెడ్డి నంద్యాల ఎడ్ల జత రూ.20 వేలు, తుమ్మలూరు టి.పల్లవి ఎడ్ల జత రూ.10 వేలు, కోటకందుకూరు జి.నరసింహారెడ్డి ఎడ్ల జత రూ.5 వేలు, నందికొట్కూరు సడియాల అబ్దుల్‌కలాం ఎడ్ల జత రూ.3 వేలు గెలుచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, వైసీపీ నాయకులు రమణారెడ్డి, సర్వేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రఘుమాధవరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, గని ప్రతాప్‌రెడ్డి, భోగేశ్వర ఆలయ చైర్మన్ రాచమల్లు గోపాలయ్య, ఒండుట్ల రవి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సంగాల సుదర్శన్‌రెడ్డి మరియు జీఎన్‌ఆర్ హాస్పిటల్ ఎండీ నాగేశ్వరయ్య



ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి, వార్త రిపోర్టర్ నాగేంద్ర



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జీఎన్‌ఆర్ హాస్పిటల్ ఎండీ నాగేశ్వరయ్య, వార్త రిపోర్టర్ నాగేంద్ర

**కల్లూరు, జనవరి14, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి మరియు తిరుమలేష్ గౌడ్, పి.డి.బాషా వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారి కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగాల సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అటు సమాజానికి, ఇటు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే ప్రింట్ మీడియా సేవలు ఎనలేనివని ఒకప్పుడు కేవలం కరపత్రాలతోనే సమాచారాన్ని ప్రజలకు తెలియజేసేవారని ఆ తరువాత ప్రింటింగ్ పరికరాలు వచ్చాక చాలా పత్రికలు వచ్చాయని ఇప్పుడు కూడా చాలా ధైర్యసాహసాలతో పత్రికా విలేకర్లు నిజాలను వెలికితీస్తూ సమాజ శ్రేయస్సుకు పాల్పడుతున్నరని తెలిపారు. అలాగే కర్నూలులోని గాయత్రి ఎస్టేట్‌లో జీఎన్‌ఆర్ హాస్పిటల్‌లో డాక్టర్ నాగేశ్వరయ్య మరియు మార్కెటింగ్ మేనేజర్ ఖలీల్ ,కుమార్ వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరయ్య మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజల్లో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అలాగే వార్త పత్రిక దినదినాభివృద్ధి చెందాలని అలాగే కర్నూలు ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ నాగేంద్ర మరియు మార్కెటింగ్ మేనేజర్ ఖలీల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కారణంగా నిలిపివేసిన రైళ్లను పున: ప్రారంభించాలి



**ఆదోని రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** కరోనా కారణంగా నిలిపివేసిన రైళ్లను పున:ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రైలు మార్గాలను ప్రయాణించే వారి కోసం కరోనా సమయంలో నిలిపివేసిన రైళ్లను పున:ప్రారంభించాలన్నారు. కొన్ని రైళ్లకు అంతరాయం ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి కోసం నిలిపివేసిన రైళ్లను ప్రారంభించాలని కోరారు. అలాగే రాష్ట్ర రాజధానికి పనుల నిమిత్తం వెళ్లే వారికి రైలు మార్గంలో వెళ్లేందుకు సరైన రైలు లేకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బస్సు మార్గం చాలా దూరం కావడంతో ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకోసం ఆదోని నుండి విజయవాడకు వెళ్లే రైలు ప్రారంభించాలని కోరారు. కొల్లాపూర్ ఎక్స్‌ప్రెస్, బసవ ఎక్స్‌ప్రెస్, గుల్బర్గ ప్యాసింజర్ పలురైళ్లు ఆదోని మీదుగా ప్రయాణించే విధంగా చేయాలని కోరారు. ఈ విషయంపై నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టి సారించి ప్రజల అవసరం తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, సహాయ కార్యదర్శులు నిసర్ అహ్మద్, మద్దిలేటి, రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన



కూలీలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విజయలక్ష్మి

**ఆదోని రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** పట్టణంలోని రాయచోటి రామయ్య వేర్ హౌస్ వద్ద ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వ్యవసాయ కూలీలకు, వాహనదారులకు శనివారం ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో కెపాసిటీ కంటే ఎక్కువ మంది ఎక్కితే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్ ఆటోనే ఎక్కాలన్నారు. డ్రైవర్స్ కూడా ఖచ్చితంగా యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి కలిగి ఉండాలన్నారు. ఎవరైనా రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమెవెంట పోలీస్ సిబ్బంది వున్నారు.

## శ్రీమఠం అభివృద్ధి పనులను పరిశీలించిన పీఠాధిపతి



**మంత్రాలయం, జనవరి 14, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శనివారం పరిశీలించారు. ముఖ్యంగా సిఆర్ఓ కార్యాలయం వెనుకభాగంలో నూతనంగా నిర్మిస్తున్న వంద రూముల గదుల సముదాయం, టిటిడి రూముల సముదాయం, శ్రీమఠం సిబ్బంది క్వార్టర్స్, తుంగభద్ర నది సమీపంలో నిర్మిస్తున్న మ్యూజియం నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం శ్రీమఠం ఆధ్వర్యంలో భక్తులకు అందిస్తున్న అన్నపూర్ణ భోజనశాలను తనిఖీ చేశారు. భక్తులకు అందించే ఆహారం రుచికరంగాఉంటుందా లేదా అని పీఠాధిపతి స్వయంగా భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని పీఠాధిపతి పేర్కొన్నారు. వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు ఉన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత....



**ఆదోనిటౌన్, జనవరి14, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, 30 కర్ణాటక మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ శనివారం విలేకరులకు తెలిపారు. ఆదోని సెబ్ అధికారులు జరిపిన దాడుల్లో బల్లేకల్ గ్రామ క్రాస్ రోడ్డు వద్ద తోవి గ్రామానికి చెందిన వీరేష్, రచ్చుమర్రి గ్రామానికి చెందిన వీరేష్, ఉరుకుంద అనే వ్యక్తులు ఒక కారు, ఒక మోటార్ సైకిల్‌లో 30 కర్ణాటక మద్యం బాక్సులు రవాణా చేస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచామన్నారు. ఈ దాడులోల ఆదోనిసెబ్ఎస్ఐశివప్రసాద్‌రోహిణి, సుధాకర్ పాల్గొన్నారు.

## యువతీ యువకుల్లో చైల్డుఫండ్ ప్లాటుపారం అవుతుంది

**కోవెలకుంట్ల, జనవరి 14, ప్రభాతవార్త :** సామాజక సేవా కార్యక్రమాలు చేస్తున్న యువతీ యువకులకు లీడర్‌చీప్‌పై అవగాహణ పెంచుతూ చైల్డుఫండ్ ప్లాటు పారం మాదిరిగా మారుతుందని చైల్డుఫండ మేనేజరు సౌజన్యతల, కోఆర్డినేటరు ఖాదరు భాషలు అన్నారు. స్థానిక రామమూర్తి ఫంక్షన్‌హాలు నందు చైల్డుఫండ్ అద్వర్యములో యువతీ యువకులకు ఫెస్టువల్ ప్రోగ్రామం నిర్వహించారు ఈకార్యక్రమంలో దత్తత గ్రామాలైన ముదిగేడు, సంజామల కొత్తపేట, అమడాల, బిజినవేముల, వెలగటూరు, పెద్ద కొప్పెర్ల గ్రామాల నుండి 120మంది యువతీ యువకులు హాజరు అయ్యారు వీరి ఉద్దేశించి కోఆర్డినేటరు, సీనియర్ మేనేజర్లు మాట్లాడుతూ యువతీ యువకుల్లో చైతన్యము పెంపొందుచు కోవాలని చెప్పారు. దాని వల్ల లీడరు చీప్ అనేది వస్తుందని చెప్పారు. బద్దూనాయక్, ఇంతియాజ్‌తోపాటు చైల్డుఫండ్ పాల్గొన్నారు.




సమావేశములో మాట్లాడుతున్న కోఆర్డినేటరు